## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, పిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386   85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక








కర్నూలు సంపుటి : 04 సంచిక : 16 మంగళవారం 30-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00


# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే



### గత గ్యారెంటీలకే దిక్కులేదు
### కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు
### కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్

బెంగళూరు,ఏప్రిల్29: మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు.కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. 1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారుఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారన్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# నేడే ప్రధానమంత్రి రాక.



**పట్టు సాధించేలా కృత నిశ్చయంతో భాజపనేతలుకేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కృత నిశ్చయంతో ఉన్న భాజపా ఆ దిశగా అడుగులు వేస్తుంది. పదేళ్లలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మరో అడుగు ముందుకు వేస్తుంది. మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఓటర్ల వద్దకు మోడీ అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం ఉధృతం చేస్తున్నారు. నేడు అల్లాదుర్గంలో ప్రధానమంత్రి సభ భారీ ఏర్పాట్లు లో కాషాయనేతలు**

మెదక్ ఏప్రిల్ 29 నామినేషన్ల పర్వం పూర్తయిన నేపథ్యంలో కాషాయ అగ్ర నేతల ప్రచారానికి భాజపా భారీ ఎత్తున కార్యచరణ సిద్ధం చేసింది: కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే కృతనిశ్చయంతో ఉన్న భారతీయ జనతాపార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. పదేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఓటర్ల వద్దకు వెళ్తోంది. రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవా లన్న సంకల్పంతో అగ్రనేతలు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తూ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో కేంద్ర మంత్రి అమిత్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్సా వంత్ ప్రచారం చేపట్టగా.. ప్రధాని నరేంద్రమోదీ మెతుకుసీమలో పర్యటిం చనున్నారు. ఈ నెల 30 (నేడు)మం గళవారం మెదక్ జిల్లా అల్లాదుర్గం శివారులోని చిల్వేర్ వద్ద నిర్వహించే సభలో ఆయన పాల్గొననున్నారు. మెదక్, జహీరాబాద్ లోక్సభ నియోజకవర్గాల పరిధిలోని పార్టీ కార్యకర్తలు, శ్రేణులను తరలించనున్నారు. మెదక్ స్థానం నుంచి ఈ ఎన్నికల్లో రఘునందన్రావు బరిలో నిలిచారు. 2019 ఎంపీ ఎన్నికల్లో ఇక్కడి నుంచే పోటీ చేసిన ఆయన మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. జహీరాబాద్ స్థానానికి నాలుగో సారి ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి సారి కాంగ్రెస్ గెలవగా, ఆ తర్వాత వరుసగా భారాస విజయం సాధించింది. రెండు సార్లు ఎంపీగా గెలిచిన బీబీపాటిల్ ఈసారి భాజపా తరఫున పోటీ చేస్తున్నారు.నెలన్నరలోనే రెండోసారిఉమ్మడి జిల్లా పరిధిలోని రెండు ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవాలనే యోచనతో పార్టీ అగ్రనేతలు ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధాని నరేంద్రమోదీ హాజరయ్యే సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు శ్రమిస్తున్నారు. లక్ష మందితో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు 30 ఎకరాలను చదును చేశారు. మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాలకు అందుబాటులో ఉన్న ప్రాంతం కావడంతో ఇక్కడ సభ నిర్వహిస్తున్నారు. గత మార్చి 5న సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శివారులోకావడంతో ఇక్కడ సభ నిర్వహిస్తున్నారు. గత మార్చి 5న సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శివారులో జరిగిన భాజపా విజయ సంకల్పసభకు హాజరైన ప్రధానమంత్రి నెలన్నర రోజుల వ్యవధిలోనే మరోసారి ఉమ్మడి జిల్లాలో పర్యటించబోతున్నారు. ప్రధాని సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భాజపా.. పెద్దఎత్తున పార్టీ శ్రేణులను తరలించి, సభ విజయవంతానికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది.జహీరాబాద్, మెదక్ ఎంపీ అభ్యర్థులు బీబీపాటిల్ రఘునందన్రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

### మే1 విచారణకు రావాలని ఆదేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్29: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం

### 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు

హైదరాబాద్,ఏప్రిల్29: తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. ఎపి వ్యాప్తంగా 175 శాసనసభ నియోజకవర్గాల మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజక వర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు 625 నామినేషన్లు వచ్చాయి. ఇరు రాష్ట్రాల్లో మే 13 న పోలింగ్ జరగనుంది. జూన్ 4 ఫలితాలు వెల్లడించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 271 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమెదించారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించారు. అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో 114 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56, మెదక్ 54, కరీంనగర్ 53, వరంగల్ 58, ఖమ్మం 45, మహబూబ్‌నగర్ 42, నిజామాబాద్ 42, జహీరాబాద్ 40, నాగర్ కర్నూల్ 34, మహబూబాబాద్ 30, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు 24 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు.

## బండి సంజయ్ కు గుణపాఠం చెప్పాలి-కేటీఆర్

కరీంనగర్ ,కరీంనగర్ లోక్ సభ పరిధిలోని కరీంనగర్ టౌన్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.కేటీఆర్ మాట్లాడుత వినోద్ అన్న గెలవటం ఖాయమేనా ? బండి సంజయ్ షెడ్ కు పోవటం ఖాయమే కదా? కార్యకర్తలను పోలీసులు బెదిరిస్తున్నారు. నిన్నటి దాకా గౌరవమిచ్చిన పోలీసులు ఇప్పుడు తోక జాడిస్తున్నారు. మీరు 10-12 సీట్లు మనకు ఇవ్వాలె. మళ్లీ కేసీఆర్ గారు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని అన్నారు.మనం గెలిస్తే నిన్నటి దాకా తోక జాడించినోళ్లు మళ్లీ సెట్ అయితరు.కరీంనగర్ ను అభివృద్ధి చేసేందుకు గంగుల కమలాకర్ గారు చాలా కష్టపడ్డారు. గంగుల కమలాకర్ గారికి 3 వేల మెజార్టీ రావటం నాకు బాధ అనిపించింది. మనది మనమే మెజార్టీ తగ్గించుకున్నాం. ఈ విషయం చెప్తే మీరు ఏమీ అనుకోవద్దు. బీజేపోళ్లు 10 మంది కూడా ఉండరు. కానీ మనం వార్డుకు 3 వందల మంది వరకు ఉంటాం.కానీ ఒకరి పేరు చెబితే ఒక్కరికి కోపం. అలా ఉండొద్దు. తల్లి లాంటి పార్టీ ని కొంతమంది లీడర్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సీటు రాదంటున్నాడు. రెండు సీట్లు గెలిస్తే రాజీనామా చేస్తానని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అంటాడు. వినోదన్న గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంట అని బండి అంటాడు. మన వినోదన్నను గెలిపించి బండి రాజకీయ సన్యాసం తీసుకునేలా చేయాలి. సిరిసిల్ల, హుజురాబాద్ మంచిగనే ఉన్నాయి. కరీంనగర్, మానకొండూరు, చొప్పదండిలో బలంగా ఉండాలె. బడా భాయ్ చాలా హామీలు ఇచ్చి మోసం చేసిండు. ఇటు చోటా భాయ్ కూడా నోటికి ఎంత వస్తే అంత చెప్పి మోసం చేసిండు. కాంగ్రెస్ క్యాండిడేట్ ను గీతా భవన్ చౌరస్తాలో నిలబడితే ఒక్కడన్న గుర్తుపడుతాడా? కరీంనగర్, నిజామాబాద్, మల్కాజ్ గిరి, చేవేళ్ల లాంటి ప్రాంతాల్లో బీజేపీ కోసం కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టింది. కాంగ్రెస్ కోసం బీజేపీ డమ్మీ అభ్యర్థులను పెట్టిందని అన్నారు. తల్లి లాంటి పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ బీజేపీ ఒక్కటైతున్నయ్. అందుకే మీరంతా 13 రోజుల పాటు కష్టపడాలె. ఎందుకు గులాబీ జెండా పార్లమెంట్ లో ఉండాలని కొందరు ప్రశ్నిస్తున్నారు వాళ్లందరికీ నేను ఎందుకు పార్లమెంట్ లో గులాబీ జెండా ఉండాలో చెప్తా. హైదరాబాద్ ను కేంద్ర పాలితం చేస్తారని నాకు కచ్చితంగా సమాచారం ఉంది. రాముడు కూడా రాజధర్మం పాటించాలని చెప్పిండు. మరి ఈ ప్రాంతానికి బండి సంజయ్ తన రాజధర్మాన్ని పాటించి చేయాల్సి పని చేయలేదు. కరీంనగర్ కు రూపాయి తేలేదు. ఒక్క శిలాఫలకం వేయలేదు.రాముడిని అడిగితే కూడా కచ్చితంగా బండి సంజయ్ ను ఓడించమని చెప్తుతాడు. బీజేపీ రాకముందే దేవుళు ఉన్నారు. బీజేపీ ఓడిపోతే దేవుళ్లకు అయ్యేది లేదు. దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీని ఓడిస్తే దేవుళ్లు కూడా సంతోషిస్తరు. దేవున్ని అడ్డం పెట్టుకొని ఎవరైతే రాజకీయాలు చేస్తారో వాళ్లకు బుద్ధి చెప్దాం. ప్రశ్నలు అడగకుండా గాలి తిరుగుడు తిరిగే బండి సంజయ్ కు గుణపాఠం చెప్పాలె. ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలనని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ .. బీజేపీలోకి పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి : పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపలి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత హస్తం పార్టీకి గుడ్ బై చెప్పి కాషాయతీర్థంపుచ్చుకోనున్నారు. ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్నారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను మర్యాదపూర్వకంగా కలవనున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీ వెంకటేష్ నేత కొద్ది రోజులకే పార్టీ వీడటం కాంగ్రెస్‌కు మైనస్ కానుంది.



## ఓయూలో తాగు నీటి, విద్యుత్ కొరత.. రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 29 ఉస్మానియా యూనివర్సిటీలో తాగు నీటి, విద్యుత్ కొరత కారణంగా విద్యార్థులు గత నాలుగైదు రోజుల నుంచి ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో గత నాలుగు నెలలుగా విద్యుత్, సాగునీరు, తాగునీటి సరఫరాపై సీఎం, డిప్యూటీ సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేసీఆర్ ట్వీట్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసులే తాగునీటి, విద్యుత్ కొరతకు నిదర్శనమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యుత్, తాగు, సాగునీరు ఎద్దడి ఉన్నమాట వాస్తవం అని కేసీఆర్ స్పష్టం చేశారు.కరెంట్ కొరత, తాగునీటి ఇబ్బంది కారణంగా విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేసి ఇంటికి వెళ్లిపోవాలని ఓయూ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యుత్, తాగునీటి కొరత కారణంగా విద్యార్థులు ఓయూలో ధర్నా చేపట్టారు. ఒక్క ట్యాంకర్ నీళ్లు దేనికి సరిపోతాయని ఓయూ అధికారులను విద్యార్థినులు నిలదీశారు. ఓయూ చీఫ్ వార్డెన్‌ను విద్యార్థులు కలిసి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ ఉన్నంతకాలం ఆ విషయంలో ఎవరూ వేలుపెట్టలేరు..

### మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 29 ,జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యల్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కొట్టిపారేశారు.తెలంగాణ ఉద్యమం సమయంలోనే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలన్న డిమాండ్ వచ్చిందని.. అయితే దీనికి సోనియా గాంధీ అంగీకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో ఎవరు వేలు పెట్టినా చూస్తూ ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారం కేటీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నారని ఆరోపించారు పొన్నం.కాగా గ్రామాల్లోకి వస్తోన్న బీజేపీ నేతల్ని రిజర్వేషన్లపై నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. రిజర్వేషన్లు రద్దు చేయబోమని చెబుతున్న బీజేపీ నేతలు పెంచుతామని ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు.



శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

# యువభారత్... వృద్ధ పాలకులు

భారత జనాభా 140 కోట్లకు చేరింది. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా గుర్తింపు పొందింది. ఇక ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కూడా మనదే. ఇక జనాభా అత్యధికంగా ఉన్న యువ భారత్‌కు కొదువలేదు. మొత్తం జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే. సగటు వయసు 29 కన్నా తక్కువగా ఉంది. అందుకే భారత్‌ను యువ దేశం అని పిలుస్తారు. దేశం యువతది.. కానీ పాలకులు మాత్రం వృద్ధులు. 20 ఏళ్లుగా ఎన్నికైన ఎంపీల వయసు పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది.స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరు 17 లోక్‌సభలు పూర్తయ్యాయి. అంటే 17సార్లు లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1999లో 13వ లోక్‌సభ నుంచి 2019లో జరిగిన 19వ లోక్‌సభ వరకూ ఎంపికైన ఎంపీల సగటు వయసు 50 ఏళ్లు దాటింది. 2014, 2019 ఎన్నికల్లో ఎంపీలు అయిన వారిలో సగటు వయసు ఏకంగా 55 ఏళ్లు దాటింది.భారత దేశంలో ఎంపీగా పోటీ చేయడానికి అర్హత వయసును రాజ్యాంగం 25 ఏళ్లుగా నిర్ధారించింది. అయినా ఎన్నిక అవుతున్న వారు మాత్రం 50 ఏళ్లుదాటిన వారే కావడం గమనార్హం. వయసు మళ్లినవారు ఎక్కువవుతున్న కొద్దీ.. యువ ఎంపీల ప్రాధాన్యం తగ్గుతోంది. 17వ లోక్‌సభకు ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడైన ఎంపీ షఫీకర్ రెహ్మాన్ బార్క్. ఈయన ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఇక ఈ లోక్‌సభలో అత్యంత పిన్న వయస్కురాలు అయిన ఎంపీ చంద్రాని ముర్ము. ఒడిశాలోని కియోంజార్ స్థానం నుంచి గెలిచారు.2011 జనాభా లెక్కల ప్రకారం.. భారతీయ జనాభాలో 11 శాతం మంది 25?30 ఏల్ల మధ్యవారే. 2019 లోక్‌సభలో ఈ వయసు వారు కేవలం 1.5 శాతం మంది కూడా లేదు. ఇక 2011 జనాభా లెక్కల ప్రకారం.. 25 శాతం కంటే ఎక్కువ మంది 25?40 మధ్య వయసు వారే ఉన్నారు. అయితే ఈ వయసు వారు 17వ లోక్‌సభలో కేవలం 12 శాతం మాత్రమే ఉన్నారు.ఇక ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. మరి ఈసారైనా యువతకు అంటే 25?40 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుందో లేదో చూడాలి. మరో వైపు పంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయంటే.. ప్రపంచమంతా మనవైపే చూస్తుంది. ప్రస్తుతం 18వ లోక్‌సభ కోసం సార్వత్రిక ఎన్నికల సమరం మొదలైంది. ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది. ఈసీఈసారి ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములయ్యేందుకు ప్రవాస భారతీయులు ఉత్సాహం చూపుతున్నారు. ముఖ్యంగా కేరళ నుంచి విదేశాలకు వెళ్లినవారిలో.. వేల మంది స్వదేశీ బాట పట్టారు. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఆశ్రయిస్తున్నారుఇక కేరళ రాష్ట్రంలో ఎన్నారై ఓటర్లుగా 89,839 మంది నమోదు చేసుకున్నారు. కోజికోడ్‌లో(సుమారు 36 వేలు), మళప్పురంలో(15 వేలు), కన్నూర్‌లో (13 వేలు)తోపాటు పళక్కడ్, వయనాడ్, వడకర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్నారు. వీరిని పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేందుకు రాజకీయ పార్టీలు విదేశాల్లోనూ ప్రచారం చేశాయి. స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశాయి.ఇక మాతృ దేశ భవిష్యత్‌ను నిర్దేవించే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేం దుకు కేరళ వాసులు స్వరాష్ట్రానికి వస్తున్నారు. కేరళలో అక్షరాస్యత శాతం కూడా ఎక్కువ. అందుకే ప్రజాస్వామ్యంపై గౌరవం కూడా ఎక్కువే. అందుకే ప్రనజాస్వామ్య పరిరక్షణకు మేమే సైతం అంటూ ఖర్చుకు వెనుకాడకుండా స్వదేశానికి తరలి వస్తున్నట్లు రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారుఎందుకంటే.. అన్ని పార్టీల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు.

# రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?



మీకు దమ్ముంటే?దేవుడి ఎదుట ప్రమాణం చేద్దాం రండి

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బండి సంజయ్ సవాల్

ఓడిపోతారనే భయంతోనే ఆ రెండు పార్టీలు కలిసి విష ప్రచారం చేస్తున్నయ్

కేటీఆర్ 'గాలి తిరుగుళ్ల' వ్యాఖ్యపై విరుచుకుపడ్డ బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్

కరీంనగర్ ఏప్రిల్ 29(:కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను స్రష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్పూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?"అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. "నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా? నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ? అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్దమా?.."అంటూ సవాల్ విసిరారు. తెలంగాణలో బీఆర్ఎస్ భూస్తాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే? నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసి అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా. త్వరలోనే ప్రజల ముందు పెడతా.అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన. రుణమాఫీ ఇయ్యకుంటే, వడ్లు కొనకపోతే రైతుల పక్షాన పోరాడిన? నిరుద్యోగులకు ఉద్యోగాలియ్యకుండా రోడ్డునపడేస్తే వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. 317 జీవో సవరించాలని ఉద్యోగులు రోడ్డున పడితే వాళ్ల పక్షా ధర్నాలు చేసి జైలుకు పోయిన. ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడిన. మీ ద్రుష్టిలో ఇవన్నీ గాలి తిరుగుళ్లా? ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రశ్నించిన వాళ్లను రాచిరంపాన పెట్టి మీరు మాత్రం విదేశాలకు వెళ్లి వేల కోట్లు దాచి పెట్టుకోవడమే మీ ద్రుష్టిలో మంచి తిరుగుళ్లా?.. సిగ్గుండాలే. జనం గద్దె దించి మీ కుటుంబాన్ని ఛీ కొట్టినా ఇంకా బుద్ధిరాలే. జూన్ 4 తరువాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నరు. అప్పుడైనా మీకు బుద్ధి రావాలని కోరుకుంటున్నా అని అన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్





కామారెడ్డి ఏప్రిల్ 29.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సోమవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో, గోర్గల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యంలో తేమ శాతాన్ని జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ అయి కేంద్రాలలో ఏర్పాట్లు, మౌలిక వసతుల పట్ల ఆరా తీయగా కేంద్రాల నిర్వహణ బాగున్నదని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడగాలులు వీస్తున్నందున రైతులకు నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎఫ్.ఏ. క్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగం చేయాలని, ధాన్యం తూకం వేసిన వెంటనే నిర్ధారించిన మిల్లులకు తరలించాలని, అక్కడ మిల్లర్లు కూడా వెంటనే ధాన్యం అన్ లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపే విధంగా మానిటరింగ్ చేయాలని అన్నారు. గొనె సంచుల కొరత రాకుండా చూసుకోవాలని, వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి 48 గంటలలోగా డబ్బులను రైతులఖాతాలో జమచేసేలా చూడాలన్నారు. కాగా జిల్లా పౌర సరఫరాల మేనేజర్ , డిప్యూటి తహసీల్దార్లు బిక్నూర్ మండలం జంగంపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ



-నేడు ఆయన జయంతి

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించి, తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి శ్రీశ్రీగా ఎదిగి, మహాకవిగా గుర్తింపు పొందారు శ్రీరంగం శ్రీనివాసరావు, 1910 ఏప్రిల్ 30న పూడిపెద్ది వెంకటరమణయ్య, అప్పటకొండ దంపతులకు విశాఖపట్నంలో జన్మించాడు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఈయన ఇంటి పేరు శ్రీరంగం గా మారింది. శ్రీశ్రీ ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం విశాఖపట్నం లో జరిగింది. శ్రీశ్రీ తన రచనా వ్యాసంగాన్ని తన ఏడవ యేటనే ప్రారంభించాడు. తన మొదటి గేయాల పుస్తకం ఎనిమిదవ యేట ప్రచురింపబడింది.1931లో మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ పూర్తి చేశాడు.1935లో విశాఖలోని మిసెస్ ఎవిఎస్ కాలేజీలో డిమాన్స్టేటరుగా చేరాడు. 1938 లో మద్రాసు ఆంధ్రప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తర్వాత ఢిల్లీ ఆకాశవాణిలోను, నిజాం సంస్థానంలోను, ఆంధ్రవాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుంచి 1940 వరకు తాను రాసిన 'గర్జించు రష్యా', 'జగన్నాథ రథ చక్రాలు' వంటి గొప్ప కవితలను సంకలనం చేసి 'మహా ప్రస్థానం' అనే పుస్తకంగా ప్రచురించాడు శ్రీశ్రీ. తెలుగు సాహిత్యపు దశను, దిశను మార్చిన పుస్తకం గా శ్రీశ్రీ మహాప్రస్థానం మిగిలిపోయింది. ఈయన ప్రముఖ హాస్యనటుడు రాజబాబుకు తోడల్లుడు. శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడు. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ఆయన ప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది మరియు నాస్తికుడు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందాడు. వివిధ దేశాల్లో ఎన్నోమార్లు పర్యటించాడు. ఎన్నో పురస్కారాలు పొందాడు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు వీటిలో కొన్ని. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసాడు. 1970లో అతని షష్టిపూర్తి ఉత్సవం విశాఖపట్నంలో జరిగింది. ఆ సందర్భంగానే అతను అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది.

# భారాస హయాంలో అన్ని రంగాల్లోనూ అవినీతే: జేపీ నడ్డాదే

శాభివృద్ధి కోసం ఆలోచించే ఏకైక పార్టీ భాజపాయేనని ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా



కొత్తగూడెం ఏప్రిల్ 29. దేశాభివృద్ధి కోసం ఆలోచించే ఏకైక పార్టీ.. భాజపాయేనని ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వాన్ని తిరిగి మళ్లీ ఏర్పాటు చేస్తామని ధీమావ్యక్తం చేశారు . ఈ మేరకు సోమవారం ఢిల్లీ నుంచి విజయవాడకు ఉదయం చేరుకున్న జెపి నడ్డా అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో కొత్తగూడెం ప్రకాష్ మైదానంలో కి చేరుకున్న నడ్డా ఖమ్మం లోక్ సభ స్థానంలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల నుంచి కొత్తగూడెం సభకు భారీగా తరలివచ్చిన జనాన్ని ఉద్దేశించి నడ్డా మాట్లాడుతూఎంపీ అభ్యర్థులు అజ్మీ రా సీతారాం నాయక్, తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రజలకు అభివాదం చేస్తూపాల్గొని ప్రసంగించారు."అయోధ్యలో వందల ఏళ్ల రామమందిరం కలను మోదీ సాకారం చేశారు. మా ప్రభుత్వం ఎంతో ధైర్యంగా ఆర్టికల్ 370ని రద్దు చేసింది. ఎస్టీల అభివృద్ధి కోసం ఎంతో చేసింది. ఇప్పటికే గిరిజనుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మా పాలనలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ ఇస్తున్నాం. మరో ఐదేళ్లు కొనసాగిస్తాం. 4 కోట్ల మందికి ఇళ్లు కట్టించి ఇచ్చాం. మరో 3 కోట్ల ఇళ్లు కట్టిస్తాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన వారికీ చికిత్స లభిస్తుంది. భవిష్యత్తులో పైపులైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేస్తాం. అన్నారు.

## మోదీ ఎప్పుడూ పేదలు, రైతులు, మహిళల గురించే ఆలోచిస్తారు.

భారాస ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలింది

కేంద్రం పదేళ్లుగా తెలంగాణకు అన్ని రకాలుగా సాయం చేసింది. తెలంగాణకు ఇచ్చే పన్నుల వాటా 3 రెట్లు పెరిగింది. కానీ, భారాస ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన కూడా చూస్తున్నాం. ఇండియా కూటమిని ఆయా పార్టీల వారసుల కోసమే ఏర్పాటు చేశారు. కూటమిలోని నేతలంతా కుంభకోణాలకు పాల్పడ్డారు. కేసీఆర్ కుమార్తె కవిత దిల్లీ మద్యం కేసు కుంభకోణంలో జైలులో ఉన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసినా అనేక కుంభకోణాలు, అవినీతే. వారి ప్రభుత్వంలో సంఘవ్యతిరేక శక్తులన్నీ విజృంభిస్తాయి"అని నడ్డా అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఆయా జిల్లాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల బరిలో 28 మంది15 మంది స్వతంత్ర అభ్యర్థులు

ఐదుగురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహారణ

కరీంనగర్ ఏప్రిల్ 29 :పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియను ముగిసింది. నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ జీషన్, పచ్చిమట్ల రవీందర్, పిడిశెట్టి రాజు, రాజ్యాధికార పార్టీ అభ్యర్థి ఆరెల్లి సుమలత తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ సాగిందని తెలిపారు. మొత్తం 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లను దాఖలు చేశారని చెప్పారు. ఇందులో శుక్రవారం జరిపిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో 20 మంది అభ్యర్థుల వివరాలు, పత్రాలు సరిగా లేకపోవడంతో నామినేషన్లను తిరస్కరించామని పేర్కొన్నారు. 33 మంది అభ్యర్థుల్లో సోమవారం ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించు కున్నారని తెలిపారు. దీంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని జిల్లా కలెక్టర్ తెలిపారు

# అమేథి లోక్‌సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన స్మృతి ఇరానీ

ఉత్తరప్రదేశ్‌లోని అమేథి లోక్‌సభ స్థానానికి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే అమేథి నుంచి 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఇరానీ గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరుసగా రెండోసారి కూడా ఆమె అమేథి నుంచి పోటీకి దిగారు. ఇందులో భాగంగా సోమవారం ఈ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.అంతకు ముందు ఉదయం తన ఇంట్లో, స్థానికంగా ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, భర్త జుబిన్ ఇరానీతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ దాఖలు నేపథ్యంలో స్మృతి ఇరానీ ఆదివారం అయోధ్యలోని రామ మందిరాన్ని కూడా సందర్శించారు. అక్కడ



బాలరాముడిని దర్శించుకుని ఇవాళ నామినేషన్ వేశారు.కాగా, గాంధీ కుటుంబానికి కంచుకోటగా భావించే అమేథి నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పోటీకి దిగి స్మృతి ఇరానీ గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఈసారి కూడా బీజేపీ అమేథి నుంచి స్మృతి ఇరానీకే అకవాశం కల్పించింది. ఇక ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ అభ్యర్థిని ప్రకటించలేదు.



## 2 గంటల్లోనే పాట రాసి రికార్డింగ్ పూర్తి చేసిన హీరో!



విశ్వనటుడు కమల్ హాసన్ మల్టీట్యాలెంటెడ్ అన్నసంగతి తెలిసిందే. గొప్ప నటుడే కాదు. అంతకు మించి గొప్ప రచయిత కూడా. కథలు రాస్తారు..పాటలు రచిస్తారు. వాటిని పాడతారు. డైలాగులు రాసేస్తారు. కొరియోగ్రఫీ చేస్తారు. ఇలా కమల్ అన్నింటా సత్తా చాటిన వారే. ప్రస్తుతం మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం కూడా కమల్ కలం పట్టారు. మణిర్నతంతో కలిసి స్టోరీ సిద్దం చేసారు. తాజాగా ఈ సినిమాకి గీత రచయితగానూ మారిపోయినట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఆయన ఓ పాట రాసారు. ఇక్కడ పాట రాయడం విశేషం కాదు. ఆ పాటను రెండు గంటల్లో రాసి...రికార్డింగ్ కూడా పూర్తి చేయడం సంచలనం. అవును ఇదంతా కమల్ రెండు గంటల్లోనే పూర్తి చేసారు. ఇంతవరకూ కమల్ కెరీర్ లో ఇలాంటి రికార్డు లేదు. ఎన్నో సినిమాలకు రచయితగా పనిచేసారు. ఏ సినిమా కోసం ఇంత వేగంగా పనిచేయలేదు. దీంతో ఇదో రికార్డుగా మారింది. కమల్ కి మణిరత్నంతో మంచి అండర్ స్టాడింగ్ కూడా ఉంటుంది. అందుకే 'నాయకుడు' లాంటి గొప్ప సినిమాని ప్రేక్షకులకు అందివ్వగలిగారు. తర్వాత ఇద్దరూ కలిసి పని చేయడానికి మూడు దశాబ్ధాలకుపైగా సమయం పడుతుంది. ప్రస్తుతం ఇద్దరు 'థగ్ లైఫ్' ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. పాన్ ఇండియాలో ఈ సినిమా సంచలన మవుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు మంచి హైప్ ని తీసుకొచ్చాయి. 70 ఏళ్ల వయసులోనూ కమల్ ఎక్కడా కింగ లేదు. అదే జోష్ తో పనిచేస్తున్నారు. ఈ చిత్రాన్ని కమల్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిలింస్ పైనే నిర్మిస్తున్నారు. ఇదే సంస్థలో ఇతర హీరోలతో కమల్ సినిమాలు నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. 'విక్రమ్' తర్వాత సొంత బ్యానర్ లో సినిమాల వేగం పెంచారు. టాలీవుడ్ స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసే ఆలోచనలో కనిపిస్తున్నారు. ఇప్పటికే ఇతర స్టార్ హీరోలతోనూ భాగమవ్వడం మొదలైంది. ప్రభాస్ హీరోగా నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం 'కల్కి 2898' లో కీలక పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే.

## 'బేబి ఈజ్ ఆన్ ది వే..' చెన్నై జట్టు గెలుపు వేళ సాక్షి సింగ్ ధోనీ పోస్ట్ వైరల్

ఈ ఐపీఎల్ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. వరుసగా రెండు పరాజయాల తర్వాత ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 213 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో హైదరాబాద్ జట్టు ఘోరంగా విఫలమైంది. 134 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో చెన్నై జట్టు 78 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో ఆరో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకింది. ఈ మ్యాచ్‌లో చెన్నై జట్టు విజయానికి చేరువవుతున్న సమయంలో ఆ జట్టు స్టార్ ఆటగాడు, మిస్టర్ కూల్ ఎంఎస్ ధోనీ భార్య సాక్షి సింగ్ ధోనీ చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు నెట్టింట అభిమానుల్ని తెగ ఆకట్టుకుంటోంది. 'ప్లీజ్ ఇవాళ మ్యాచ్‌ను త్వరగా ముగించండి. బేబీ ఈజ్ ఆన్ ది వే కాబోయే అత్తగా నా అభ్యర్థన ఇదే' అని సాక్షి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. ఇది చూసిన ధోనీ అభిమానులు సాక్షి పోస్ట్‌ను వైరల్ చేయడమే కాకుండా.. మామ కాబోతున్న మిస్టర్ కూల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక, ఈ సీజన్‌లో ముందు బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోర్లు నమోదుచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఛేదనలో మాత్రం వరుసగా రెండోసారి చేతులెత్తేసింది.

# సినీ ప్రస్థానం

## రికార్డు రేటుకు తండేల్ రైట్స్.. చైతూ కెరీర్ లోనే ఫస్ట్ టైమ్


టాలీవుడ్ యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య.. రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. అన్ని రకాల జోనర్లను టచ్ చేస్తూ ఆకట్టుకుంటున్నారు. చివరగా ధూత వెబ్ సిరీస్ తో అలరించిన చైతూ.. ప్రస్తుతం తండేల్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఉత్తరాంధ్రకు చెందిన కొందరు మత్స్యకారుల నిజ జీవితం ఆధారంగా ఈ మూవీని దర్శకుడు చందూ మొండేటి గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. అయితే ఈ సినిమా అనౌన్స్మెంట్ నుంచే ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్ తో పాటు ప్రమోషనల్ కంటెంట్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సినీ ప్రియుల్లో భారీ హైప్ కూడా క్రియేట్ అయింది. అయితే ఈ సినిమా.. విడుదలకు ముందే డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల డీల్ ను పూర్తి చేసుకుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సంస్థ తండేల్ సినిమా హక్కులను భారీ పోటీ మధ్యలో దక్కించుకుంది. రూ.40 కోట్లు చెల్లించి మరీ ఓటీటీ హక్కులను కొనుగోలు చేసింది.



నాగ చైతన్య కెరీర్ లో ఓ సినిమాకు ఓటీటీ రైట్స్ ద్వారా ఇన్ని కోట్లు రావడం ఇదే తొలిసారి. ఈ మూవీతో చైతూ అరుదైన రికార్డ్ క్రియేట్ చేశారు. అయితే చందూ మొండేటి లాస్ట్ సినిమా కార్తికేయ-2.. తెలుగుతో పాటు పాన్ ఇండియా లెవెల్ లో భారీ విజయం సాధించింది. ఇక చైతూ కూడా వైవిధ్యమైన సినిమాలు చేస్తారనే పేరు ఉంది. గీతా ఆర్ట్స్ అతిపెద్ద నిర్మాణ సంస్థల్లో ఒకటి. ఈ అంశాలన్నీ తండేల్ కు రికార్డు స్థాయిలో ఓటీటీ డీల్ జరగడానికి కారణాలుగా చెప్పవచ్చు. ఈ సినిమాకు ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో శరవేగంగా జరుగుతోంది. నాగ చైతన్యతో పాటు లీడ్ రోల్స్ చేస్తున్న వారిపై కీలక సన్నివేశాలను మేకర్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ మూవీ కోసం చైతూ శ్రీకాకుళం యాసలో ఫస్ట్ టైమ్ మాట్లాడనున్నారు. అందుకోసం శిక్షణ కూడా తీసుకున్నారు. కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్ తో పాటు ప్రతి విషయంలో కూడా స్పెషల్ కేర్ తీసుకుంటున్నారు. మరి ఈ మూవీ ఆయనకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.




## హెచ్చరిక! ఉదయాన్నే ఈ లక్షణాలు ఎందుకో మీకు తెలుసా? ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉందని అర్థం...



ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఇది క్యాన్సర్ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. క్యాన్సర్ అనేది శరీరంలోని కణాల అనియంత్రిత పెరుగుదలను సూచిస్తుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, పురుషులు మరియు మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేసే నిర్దిష్ట క్యాన్సర్లు ఉన్నాయి. వాటిలో, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, పెద్దప్రేగు, కడుపు మరియు కాలేయ క్యాన్సర్లు పురుషులను ఎక్కువగా ప్రభావితం చేసే క్యాన్సర్లు. అదే సమయంలో, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తులు, గర్భాశయ మరియు థైరాయిడ్ క్యాన్సర్లు మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లు.కానీ పురుషులు మరియు మహిళలు ఇద్దరూ ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉన్నందున, ఈ రకమైన క్యాన్సర్తో చాలా జాగ్రత్తగా ఉ ండటం చాలా ముఖ్యం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడవచ్చని నిపుణులు చెబుతున్నారు.ప్రజలను నిశ్శబ్దంగా చంపే వ్యాధి ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఈ లక్షణాలన్నీ మనం రోజూ ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల లక్షణాలతో సమానంగా ఉంటాయి.నిపుణుల ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి, ఇది ఒక వ్యక్తిని నిశ్శబ్దంగా చంపగలదు మరియు దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు.అందుకే ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించడం కష్టం. మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించడం ప్రారంభించినప్పుడు మాత్రమే అది లక్షణాలను చూపడం ప్రారంభిస్తుంది. అయితే, ఊపిరితిత్తుల క్యాన్సర్ హెచ్చరిక సంకేతాలు ముందుగానే తెలిస్తే, చికిత్స చేయడం కొంచెం సులభం కాదా?ఉదయం లక్షణాలు ఎవరికైనా ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉంటే, వారు ఉదయం నిద్రలేవగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను చూపుతుంది. అది మరియు ఆ లక్షణాలు ఉదయం లేవగానే కనిపిస్తాయి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, అది చాలా అధునాతన దశలో మాత్రమే నిర్ధారణ అవుతుంది. ఇప్పుడు ఉదయం పూట ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో చూద్దాం, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.. జ్వరం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న రోగులు తరచుగా జ్వరంతో ఉదయం మేల్కొంటారు. సాధారణంగా శరీరంలో ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు జ్వరం వస్తుంది. మరియు ఉదయం పూట నిరంతరం జ్వరం అనిపిస్తే, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. 2. విపరీతమైన చెమటఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలలో ఒకటి నిద్రిస్తున్నప్పుడు విపరీతంగా చెమటలు పట్టడం మరియు ఉదయం మేల్కొన్న తర్వాత విపరీతమైన చెమటను అనుభవించడం.ఎందుకంటే శరీరం వేడెక్కినప్పుడు, శరీరాన్ని చల్లబరచ డానికి ఎక్కువ చెమట పడుతుంది. కాబట్టి మీరు ఎటువంటి కారణం లేకుండా . 3. నిరంతర పొడి దగ్గుమీరు కఫం లేకుండా 3 వారాల కంటే ఎక్కువ పొడి దగ్గును అనుభవిస్తే, అది మంచి సంకేతం కాదు. ఇది ఇలా ఉంటే ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ కణాలు పెరుగుతున్నాయని అర్థం, వెంటనే వైద్యులను సంప్రదించాలి .ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్ల వచ్చే దగ్గు సాధారణంగా పొడి దగ్గు. డేటా ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులలో కనీసం 65 శాతం మంది ఈ రకమైన పొడి దగ్గును కలిగి ఉన్నారు. కాబట్టి పొడి దగ్గును పెద్దగా పట్టించుకోకండి. 4. బ్లడీ కఫంబ్లడీ కఫం ఉత్సర్గ ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క 4వ అతి ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. ఇది రక్తంతో కలిపిన మందపాటి శ్లేష్మం కూడా. కాబట్టి మీరు ఈ రకమైన లక్షణాలను ఎదుర్కొంటుంటే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి. పైన ఇవ్వబడిన నాలుగు లక్షణాలు ప్రాణాంతక ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలు. మీరు ఉదయం నిద్రలేవగానే ఈ లక్షణాలు కనిపిస్తే, మీకు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది.

## ఆ యువ హీరో కోసం రెండేళ్లు ఆగాల్సిందేనా?



ట్యాలెంట్ తో పాటు లక్ ఉంటే ఇండస్ట్రీలో తిరుగులేదు. ఇండస్ట్రీలో సక్సెస్ అయిన వారంతా అలాంటి వాళ్లే. కష్టం అందరూ పడతారు. కానీ ఆ కష్టానికి అదృష్టం కూడా తోడైతేనే ఏరంగంలోనైనా ముందుకెళ్లగలిగేది. అలాంటి వారి జాబితాలో సుహాస్ కూడా చేరిపోయాడు. ఇతడు కూడా ఇండస్ట్రీకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వాడు అన్న సంగతి తెలిసిందే. యూ ట్యూబ్ లో షార్ట్ ఫిలింస్ ద్వారా గుర్తింపు రావడంతో అక్కడ నుంచి సినిమాల్లోకి వచ్చాడు. అక్కడ హీరోలకు స్నేహితుడి పాత్రలు పోషించడం అవి క్లిక్ అవ్వడంతో గుర్తింపు రావడం అంతా చాలా వేగంగా జరిగిపోయింది. 53 ఏళ్ల పడుచు అందం ఇదే సమయంలో 'కలర్ ఫోటో' సినిమాకి జాతీయ అవార్డు కూడా రావడంతో ఆ క్రేజ్ సుహాస్కి అదనంగా కలిసొచ్చింది. ఇప్పుడు ఏకంగా హీరోగా సినిమాలు చేస్తున్నాడు. పారితోషికంగా బాగానే అందుకుంటున్నాడు. 300 లతో మొదలైన ప్రయాణం నేడు కోటికి పైగానే అందుకుంటున్నాడు. ప్రస్తుతం సుహాస్ చేతిలో ఫుల్ గా సినిమాలున్నాయి. రెండు..మూడు కాదండి. ఏకంగా ఎనిమిది సినిమాలు కమిట్ అయినట్లు తెలుస్తోంది. అన్నీ లాక్ అయిన చిత్రాలే. వాటికి ప్రణాళిక ప్రకారం డేట్లు కేటాయించడం జరిగింది. అలా చూసుకుంటే రెండేళ్ల వరకూ సుహాస్ డేట్లు దొరికే పరిస్థితి లేదని సమాచారం. అందాల స్టైలిష్ క్లీవేజ్ షో ఇప్పుడు అడ్వాన్స్ ఇస్తే రెండేళ్ల వరకూ సినిమా చేసే పరిస్థితి లేదంటున్నారు. ఓటీటీలో కూడా మంచి క్రేజ్ ఉండటంతో అక్కడ నుంచి కూడా ఆఫర్లు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. వాటన్నింటికి మించి సుహాస్ నిర్మాతల హీరోగా కనిపిస్తున్నాడు. అతడితో సినిమా అంటే నాలుగైదు కోట్లలో తీసేయొచ్చు. థియేటర్..ఓటీటీ బిజినెస్ చూసుకున్నా ఆ ఫిగర్ ఈజీగా వచ్చేస్తుంది. కాబట్టి నిర్మాత పెట్టుబడి సేఫ్. ఆ పై వచ్చేది అంతా లాభమే. ఈ కోణంలో చిన్న నిర్మాతలు..కొత్తగా వచ్చే నిర్మాతలంతా సుహాస్ వెంట పడుతున్నారు. ప్లీజ్ మాతో ఓ సినిమా చేయండి అన్న సన్నివేశం సుహాస్ మార్కెట్ పరిదిలో కనిపిస్తుందంటున్నారు. సుహాస్ కూడా తన మార్కెట్ ని మించి ఖర్చు చేయొద్దని నిర్మాతలకు కరాఖండీగా ముందే చెప్పేస్తున్నాడు. అది కూడా చాలా మంది నిర్మాతలకు వ్యక్తిగతంగా కనెక్ట్ అవుతుంది. సాధారణంగా సక్సెస్ అయితే చాలా మంది బడ్జెట్ అంతకంతకు పెంచుకుపోతుంటారు. కానీ సుహాస్ ఆ ఛాన్స్ తీసుకోవడం లేదు. పరిమిత బడ్జెట్ లోకంటెంట్ ఉన్న సినిమా చేసి వసూళ్లు రాబట్టాలి అన్నస్ట్రాటజీతో ముందుకెళ్తున్నాడు.

## మొదలైన టీ20 ప్రపంచకప్ సందడి.. కొత్త జెర్సీలను విడుదల చేసిన 5 జట్లు.. రెట్రో లుక్‌లో కేక పుట్టిస్తోన్న కివీస్

20 ప్రపంచ కప్ కోసం న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జెర్సీలు ఆవిష్కరించాయి. న్యూజిలాండ్ జట్టు 1999 రెట్రో లుక్‌లో కనిపిస్తుంది.జట్టు జెర్సీ కూడా అదే పద్ధతిలో రూపొందించారు. దక్షిణాఫ్రికా జెర్సీని కూడా ఆవిష్కరించారు. కాగా, టీ20 ప్రపంచకప్ 2024 జూన్ 1 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి ప్రపంచకప్‌కు అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యమిస్తున్నాయి. ఈ టోర్నీకి ముందు, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు కొత్త జెర్సీ ఫొటోలను రివీల్ చేశాయి.న్యూజిలాండ్ జెర్సీ 1999 జెర్సీ లాగే కనిపిస్తుంది. అయితే దక్షిణాఫ్రికా జెర్సీ సంప్రదాయ శైలిలో కనిపిస్తోంది. కాగా, ఈ టోర్నీ కోసం మరో 4 జట్లు నమీబియా, ఉ గాండా, నేపాల్ దేశాలు తమ జెర్సీలను విడుదల చేశాయి. టీమిండియా జెర్సీ త్వరలోనే విడుదల చేయనుంది.టీ20 ప్రపంచకప్‌నకు న్యూజిలాండ్ జట్టును కూడా ప్రకటించింది. టీ20 ప్రపంచకప్ 2024 కోసం న్యూజిలాండ్ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. కేన్ విలియమ్సన్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కాగా ట్రెంట్ బౌల్ట్‌కు కూడా జట్టులో చోటు దక్కింది. ఇది కాకుండా జిమ్మీ నీషమ్, టిమ్ సౌథీ, ఇష్ సోధి వంటి ఆటగాళ్లు కూడా న్యూజిలాండ్ జట్టులో ఉన్నారు. అయితే బెన్ సియర్స్, టిమ్ సీఫెర్ట్‌లకు జట్టులో చోటు దక్కలేదు. లోకీ ఫెర్గూసన్, గ్లెన్ ఫిలిప్స్, టిమ్ సౌథీ వంటి ఆటగాళ్లు కూడా జట్టులో ఉన్నారు. ఓవరాల్‌గా, న్యూజిలాండ్ జట్టులో వెటరన్ ఆటగాళ్లందరూ రీఎంట్రీ ఇచ్చారు. ఈ జట్టు ప్రత్యర్థులకు షాక్ ఇచ్చేలా కనిపిస్తోంది.ා20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన న్యూజిలాండ్ జట్టుకేన్ విలియమ్సన్ (కెప్టెన్), ఫిన్ అలెన్, ట్రెంట్ బౌల్ట్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, జిమ్మీ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, ఇష్ సోధి, టిమ్ సౌత్.ఈసారి టీ20 ప్రపంచకప్ జూన్ 1 నుంచి ప్రారంభమవుతుంది. జూన్ 29న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ టోర్నీలో మొత్తం 55 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 40 గ్రూప్ మ్యాచ్‌లు ఉంటాయి. ఆ తర్వాత సూపర్ 8 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.



## హామీల పేరుతో గదినెక్కిన ప్రభుత్వం

-నెరవేర్చడంలో విఫలం -దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం -తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పాలనలోనే సంక్షేమ పథకాలు అందాయి

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్) :-** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి తర్వాత హామీలను నెరవేర్చడం లేదంటూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ మండలం తుజాల్పూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, లింగాపూర్, అచ్చంపేట, నారాయణపూర్, రెడ్డిపల్లి, మంతూర్, కాజీపేట, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపుకై సునీత లక్ష్మారెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలోనే తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు బిజెపి మతం పేరుతో ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రజలకు మాయమాటలు చెప్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసే బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, ఎంపీపీ వైస్ చైర్మన్ నర్సింగరావు, నాయకులు సత్యం గౌడ్, మన్సూర్ శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, జీవన్ రెడ్డి, షేక్ హుస్సేన్, కర్ణాకర్ సేనాపతి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకసభ సాదారణ ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

-ఆధారాలు లేని 1,60,000/ నగదు సీజ్.



**ఆందోల్ శ్రీ ప్రస్థానం న్యూస్:-** స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా మెదక్ జిల్లా పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి అన్నారు. జిల్లా పరిధిలోకి అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. సరిహద్దుతో పాటు నగరంలో రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని తెలిపారు. టెక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధి బొడ్మట్ పల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగాసరైన ఆధారాలు చూపించకుండా అభినవ్ పాటిల్ అనే వ్యక్తి ఈ రోజు 1,60,000/- రూపాయలను తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసామని ఇలా అధారాలు లేని నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. అలాగేతనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.

## కెన్యాలో ఘోర ప్రమాదం..

డ్యామ్ కూలి 42 మంది మృతి

ఆఫ్రికా దేశమైన కెన్యా లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ డ్యామ్ కూలి సుమారు 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక అధికారులు తాజాగా వెల్లడించారు.కెన్యాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఫలితంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. దేశంలోని పలు ప్రధాన డ్యామ్‌లు, నదులు నిండి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. నీటి ఉద్ధృతికి పలు డ్యామ్‌లు కూడా కొట్టుకుపోతు న్నాయి. ఈ క్రమంలో తాజాగా పశ్చిమ కెన్యాలోని రిఫ్ట్ వ్యాలీ లో గల కిజాబె డ్యామ్ నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయింది. దీంతో ఆ నీరంతా దిగువ గ్రామాల్లోకి పోటెత్తడంతో సుమారు 42 మంది నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించినట్లు నకురు కౌంటీ గవర్నర్ సుసాన్ కిహికా తెలిపారు.

# హామీలు అమలు చేస్తే రాజీనామా చేస్తా:- హరీష్ రావు





**నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):-** ఆగస్టు 15 లోపు ప్రకటించిన ఆరు గ్యారంటీలు రెండు లక్షల రుణమాఫీ చేస్తే నువ్వు రాజీనామా చేయాలని లేకపోతే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో పాటు శాశ్వతంగా రాజకీయా లకు దూరంగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సవాలు విసి రారు ఆదివారం మండల కేంద్రమైన శివంపేట మండలం చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ. మహాలక్ష్మి పథకం ద్వారా ఒక్కో అక్కా చెల్లెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 10000 వేల రూపాయలు బాకీ పడ్డారు ఓట్లు అడగడానికి ఎవరైనా కాంగ్రెస్ నాయకులు వస్తే ముందు పదివేల రూపాయలు ఇవ్వా లని అడగాలన్నారు లేకపోతే చీపురుతో సమాధానం చెప్పాలని అక్కాచెల్లెళ్లకు సూచించారు. మొదటి హామీ మహాలక్ష్మి పథకం ద్వారా అక్కాచెల్లెళ్లకు మోసం చేశారని 200 పెన్షన్ కేసీఆర్ 2000 చేసి వృద్ధులను వితంతు లను ఆదుకున్నారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నాలుగు వేల రూపాయల పెన్షన్ ప్రకటించి మోసం చేశారని అన్నారు. 4000 రూపాయలు పడ్డవాళ్ళు కాంగ్రెస్కు పడని వాళ్ళు బిఆర్ఎస్ కు ఓటు వేయాలన్నారు. ఎకరాకు రైతుబంధు ద్వారా 15 వైలు కౌలు రైతులకు 15000 వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు 24 గంటల కరెంటు వడ్లకు మా మాక్క లకు 500 బోనస్ కలిపి కొడతానని ఒకటి కూడా అమ లు చేయలేదు అన్నాడు. ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి రైతుల ఉసురు పోసుకున్నాడని అన్నారు. కళ్ళలలో వడ్లు లేవడం లేదని లారీలు రావడంలేదని బస్తాకు రెం డు కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని అన్నారు. పని మంతుడు జిల్లాపై అవగాహన ఉన్న వ్యక్తి వెంకట్రాం రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకు అవకాశం కల్పించాలన్నారు. అసెంబ్లీలో రైతుల తరపున పేగులు తెగేంతవరకు కొట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రెండు లక్షల రుణమాఫీ నాలుగు వేల రూపాయల పెన్షన్ మహాలక్ష్మి పథకం ద్వారా ప్రకటించిన 2500 ఇప్పించేంతవరకు ప్రజల తరపున కొట్లాడుతామన్నారు. మండి ఎండల్లో సైతం కాలేశ్వరం ద్వారా గోదావరి నీళ్లు తెచ్చి రైతుల కాళ్లు కడి గిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. కెసిఆర్ లేకపోతే చెక్ డ్యాములు ఎండాకాలంలో గోదావరి పరవళ్ళు వస్తాయని కలలో కూడా అనుకోలేదు అన్నారు. శివంపేట మండల ప్రజలునిండు మనసుతో వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించి పార్లమెంటుకు పంపించాలన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నేను మీ మండలాలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జడ్పిటిసి రమేష్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి నాయకులు సింగయ్యపల్లి గోపి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, తోట నర్సింలు. కోదండ కృష్ణ పడిగి శ్రీనివాస్ శాకారం శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక కథనం పై ప్రస్థావనం' తెలివి అతి తెలివి

-సమయానుకూలంగా సర్దుకుపోవడమే వివేకుడి లక్షణం
-అనవసరమైన విషయాలపై ఆవేశపడడం అవివేకుడి లక్షణం



ప్రస్థానం మన దేశం..మన హక్కు తెలుగు దినపత్రిక

**నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్) :-** తెలివైన వ్యక్తి దగ్గర ప్రతి దానికి సమాధానం ఉండవచ్చు. కానీ ఏ ప్రశ్నకి ఎప్పుడు బదులు ఇవ్వాలో తెలిసినవాడే వివేకవంతుడు అనిపించుకుంటాడు. మన తెలివితో వాగ్వాదం (ఆర్గ్యు) చేసి ఆ పరిస్థితిని గెలిచేయొచ్చు, కానీ ఎక్కడ తగ్గితే అందరికీ మంచిదోనని ఆలోచించేవారే కరువైపోయారు. కొందరికి తెలివి అతి మీరిపోతూ ఉంటుంది.

-సమయానుకూలంగా సర్దుకుపోవడమే వివేకుడి లక్షణం
-అనవసరమైన విషయాలపై ఆవేశపడడం అవివేకుడి లక్షణం
-' ప్రత్యేక కథనం -భరత్ గౌడ్

దానివల్ల వారు దేనికి ఆన్సర్?బుల్?గా ఉన్నారో కూడా మరచిపోతూ ఉంటారు. ప్రతీది తమకే తెలుసు అనే ఓవర్ కాన్ఫిడెన్స్? వారిలో నిండిపోతూ ఉంటుంది. దానివల్ల వాళ్లు చాలా తెలివిగా బిహేవ్ చేస్తున్నామనుకుని తప్పటడుగులు వేస్తూ ఉంటారు. వివేకవంతులు ఎప్పుడూ పరిస్థితిని అంచనా వేసి, తదనుగుణంగా వ్యవహరిస్తారు. ఏ తప్పు చేయని వ్యక్తి కొత్తగా జీవితంలో నేర్చుకునేదేమి లేదు. తప్పులు చేసిన వాడే.. కొత్తగా ఏదైనా నేర్చుకోగలుగుతాడు. తప్పుల నుంచి అనుభవాలనుంచి ఏమి నేర్చుకోని వ్యక్తి గుడ్డెద్దు చేనులో పడినట్లుగానే వ్యవహరిస్తాడు. కానీ తెలివితేటలను ఉపయోగించుకుంటూ పరిస్థితులను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడూ తనని తాను సరిదిద్దుకుంటూ. కొత్త విషయాలను నేర్చుకుంటూ పాత విషయాలను గుర్తుపెట్టుకుంటూ ఓ ప్రణాళికతో ముందుకు వెళ్లేవాడు.. ఇప్పుడు కాకున్నా.. ఎప్పటికైనా సక్సెస్ అవుతాడు.

# ఆ నాలుగింటిపైనే ఆశలన్నీ

హైదరాబాద్, ఏప్రిల్ 29, (న్యూస్ పల్స్) ఆ నాలుగు స్థానాలపై బీఆర్ఎస్ ఆశలు పెట్టుకుంది. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతోంది. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ రావు రంగంలోకి దిగారు. ఒకవైపు రోడ్డుషోలు, మరోవైపు సమావేశాలు నిర్వహిస్తూ కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేయడంతో పాటు యాక్టీవ్ చేస్తున్నారు. గత అసెంబ్లీలో వచ్చిన ఓట్ల శాతంను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా వివరిస్తూ కేడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వ హామీలను ప్రచార అస్త్రంగా చేసుకొని ముందుకు సాగుతున్నారు. అయినప్పటికీ ప్రజల నుంచి ఆశించిన మేర రెస్పాన్స్ రావడం లేదని నేతలు అభిప్రాయపడుతున్నారు.కరీంనగర్‌లో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌రావును గెలిపించడానికి కేటీఆర్, మెదక్‌లో వెంకట్రామిరెడ్డిని హరీశ్‌రావు, నాగర్‌కర్నూల్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లిలో కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించడానికి కేసీఆర్, కేటీఆర్ ముమ్మరంగా కృషి చేస్తున్నారు. కరీంనగర్, మెదక్‌లో కేటీఆర్, హరీశ్ రావు తమ అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్న పార్లమెంటు నియోజకవర్గాలు కావడం, ఇక్కడ పార్టీని గెలిపించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్‌లో మాత్రమే బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్‌కు 5,12,352 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీకి 5,17,601 ఓట్లు, బీజేపీకి 2,50,400 ఓట్లు వచ్చాయి. మొత్తం 13,76,685 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్‌కు 5,249 ఓట్లు మెజార్టీ వచ్చింది. అయితే ఈసారి విజయం సాధ్యమని, కేవలం తక్కువ ఓట్లతో అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాలు కోల్పోయామని వివరిస్తున్నారు. కరీంనగర్‌లో పట్టు కోసం కేటీఆర్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.మెదక్ పార్లమెంటు పరిధిలోని సిద్దిపేట, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరువు, దుబ్బాక, గజ్వేల్ అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్‌కు 4,20,881 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీకి 6,68,955 ఓట్లు, బీజేపీకి 2,11,626 ఓట్లు వచ్చాయి. మొత్తం 14,37,897 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ 2,48,074 ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే సిట్టింగ్ స్థానం కావడంతో దానిని నిలుపుకునేందుకు హరీశ్ రావు ప్రత్యేక ఫోకస్ పెట్టారు.నాగర్‌కర్నూల్ లోక్‌సభ పరిధిలో గద్వాల్, ఆలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. కాంగ్రెస్‌కు 6,39,622 ఓట్లు రాగా, బీఆర్ఎస్‌కు 5,34,401 ఓట్లు, బీజేపీకి 1,18,513 ఓట్లు వచ్చాయి. మొత్తం 14,00,049 ఓట్లు పోల్ కాగా బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌కు 1,05,224 ఓట్ల మెజార్టీ వచ్చింది. అయినప్పటికీ ఎస్సీ రిజర్వు కావడం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభ్యర్థి కావడంతో కలిసి వస్తుందని బీఆర్ఎస్ గెలుపుపై ఆశలు పెట్టుకుంది. ఈ స్థానంపై పార్టీ అధినేత కేసీఆర్ సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు సమాచారం.పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీకి 6,82,033 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీకి 3,74,363 ఓట్లు, బీజేపీకి 79,418 ఓట్లు వచ్చాయి. మొత్తం 12,25,768 ఓట్లు పోల్ కాగా బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌కు 3,07,670 ఓట్ల మెజార్టీ వచ్చింది. అయినప్పటికీ ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పార్లమెంటు టికెట్ ఇచ్చింది. దీంతో ఆయనకు ప్రజల్లో ఆదరణ ఉందని, ఆ అంశం కలిసి వస్తుందని భావించడంతో పాటు కేసీఆర్, కేటీఆర్ సైతం గెలుపుకోసం ప్రత్యేక వ్యూహాలు రచిస్తూ ఎప్పకటిప్పుడు కేడర్‌ను అలర్ట్ చేస్తున్నారు.

# భారత రాజ్యాంగాన్ని ఓటర్లే కాపాడాలి !

జై కిసాన్ స్వాతంత్ర సమరయోధులు. ఎరుకల రాజన్న

కమాన్ పూర్ భారత రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్క ఓటర్ పై ఉందని జై కిసాన్ స్వాతంత్ర సమరయోధులు పాలకుర్తి మండలం రానాపూర్ కి చెందిన ఎరుకల రాజయ్య పేర్కొన్నారు.బిజెపి పార్టీ పువ్వు గుర్తుకు ఓట్లు వేస్తే రాజ్యాంగమును బిజెపి వాళ్లు మారుస్తారు ! రాజ్యాంగం లేకపోతే ప్రజల బతుకులు ఆగమైపోతాయి ! బిజెపి పార్టీకి ఓట్లు వేయమని చెప్పే నాయకులందరూ భారత రాజ్యాంగం ద్రోహులే ! ఈ రాజ్యాంగ ద్రోహులను ప్రజలు తిప్పికొట్టాలి , గ్రామాలనుంచి బహిష్కరించాలి !ప్రస్తుతం భారతదేశంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లో లో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు ఎన్నికలను రెండు రకాలుగా మనం పరిశీలించాలి ! ఇండియా కూటమి ఒకవైపు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది !రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయండి మోడీ కంటే దేశాన్ని అభివృద్ధి చేసి చూపుతా అని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వాగ్దానం చేస్తుంది ! అట్లాగే ఎన్ డి ఏ కూటమి బిజెపి నరేంద్ర మోడీ , అమిత్ షా , భారత ప్రజలు బిజెపికి 400 ఎంపీ సీట్లు ఇచ్చి గెలిపించండి భారతదేశంలో ఉన్న రాజ్యాంగాన్ని సమూలంగా మేము మారుస్తాం అనే సింగల్ ఏకైక ఏజెండాతో బిజెపి ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ముందుకు వస్తుంది ! ఈ రెండు పార్టీల విషయం తెలుగు రాష్ట్రాల ప్రజలు చాలా సున్నితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది ! కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు భారతదేశన్ని పరిపాలించింది కానీ ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరించడంలో విఫలమైంది అందుకే కాంగ్రెస్ పార్టీని ఓడించి ప్రజలు బిజెపి పార్టీకి అధికారాన్ని అప్పజెప్పారు ,

## బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి చేరికలు

-కండువా కప్పి ఆహ్వానించిన రాజిరెడ్డి



**నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్) :-** నర్సాపూర్ మున్సిపాలిటీ ఒకటో వార్డ్ హనుమంతపూర్ నుండి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి కొత్త బిచ్చగాడిలా మాట్లాడుతున్నాడు : రాణి రుద్రమదేవి



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొత్త బిచ్చగాడిలా మాట్లాడుతున్నాడని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి విమర్శించారు. మత, కుల పరమైన చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నాడు అని ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాణి రుద్రమదేవి మీడియాతో మాట్లాడారు. భారతదేశంలో చిచ్చుపెట్టేందుకు టెర్రరిస్టుల తరహాలోనే రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ చేసి ఆయన రిజర్వేషన్‌లను రద్దు చేస్తామని అనని విషయాన్ని అన్నట్టు రేవంత్ రెడ్డి తన ప్రసంగాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేస్తూ మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి తీవ్రవాదిలాగా దేశ ద్రోహానికి పాల్పడుతున్నాడు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలి కానీ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల్లో భయాందోళనలు సృష్టించి విద్వేషాలు రగుల్చుతున్నాడు. కాంగ్రెస్ అధికారిక ఎక్స్ అకౌంట్ అమిత్ షా, బండి సంజయ్ మాటలను వక్రీకరించి పోస్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. రేవంత్ రెడ్డి బుడ్డర్ ఖాన్ తరహాలో వ్యవహరిస్తున్నారు. అంబేద్కర్‌ను ఏనాడైనా కాంగ్రెస్ పార్టీ గౌరవించిందా..? మంత్రి పదవికి బలవంతంగా అంబేద్కర్ చేత రాజీనామా చేయించి? ఆ తరువాత ఎన్నికల్లో నిలబడితే ఓడించింది కాంగ్రెస్ పార్టీ అని రుద్రమదేవి గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ లు అమలు చేయకుండా మీ బలహీనతలు కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలు ప్రచారం చేస్తూ మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డిది టీడీపీ డీఎన్ఏ. గతంలో లాఠీలను పట్టుకుని పోలీసులను తరిమిన వ్యక్తి అసదుద్దీన్ ఓవైసీ. అలాంటి వ్యక్తితో రేవంత్ రెడ్డి దోస్తానా చేస్తున్నారు. బీసీల వాటా రిజర్వేషన్ బీసీలకు ఇచ్చేందుకు పోరాటం చేస్తుంది బీజేపీ. ఇదే ఫేక్ ప్రచారంతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. మరోసారి అబద్ధాలు ప్రచారం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని రాణి రుద్రమదేవి మండిపడ్డారు.

## కుప్వారాలో కుంభవృష్టి.. వరద గుప్పిట్లో చోగల్ గ్రామం..

జమ్ముకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ కూడా ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో కుంభవృష్టి కురిసింది. దాంతో లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరదలు పోటెత్తాయి. చోగల్ గ్రామం పూర్తిగా వరద గుప్పిట్లో చిక్కుకుపోయింది. ఆ గ్రామంలోని వీధుల్లో భారీగా వరద నీరు నిలిచిపోయింది.దాంతో గ్రామస్తులు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. కొన్ని చోట్ల ఇళ్లలోకి కూడా వరద నీరు చేరింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన స్థానిక అధికార యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. చోగల్ గ్రామం నీళ్లలో కూరుకుపోయిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757